# 18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 28 ఆగస్టు 2024 పేజీలు : 8


## గ్రామంలో మద్య నిషేధానికి గోధుమగూడ గ్రామస్తుల తీర్మానం

★ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఎక్సైజ్ కార్యాలయంలో మెమోరాండం బెల్టు షాపులను ఎత్తివేయాలంటూ డిమాండ్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని గోధుమగుడ గ్రామంలో సంపూర్ణ మధ్య నిషేధానికి నిర్ణయం తీసుకున్న గ్రామస్తులు. మాజీ సర్పంచ్ అనిత సత్తయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ పెద్దింటి నరసింహులు గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెల్లి అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు గ్రామంలో బెల్ట్ షాపులను ఎత్తి వేయా లంటూ వినతి పత్రం సమర్పించారు.

మిగతా 3లో

# నా ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో లేదు

- అది పూర్తిగా పట్టా భూమిలో కట్టుకున్నాం
- నిబంధనల మేరకే ఓ చిన్న భవనం నిర్మాణం చేపట్టాం
- గుట్టపైన ఉన్నందున నీళ్లకు దగ్గరగా కనిపిస్తదంతే...
- నిబంధనలకు విరుద్ధంగా ఉంటే... నేనే కూల్చేస్తా
- హైడ్రా నుంచి నాకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు రాలేవు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27) : శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలో ఉన్న నా వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ అవసరాల కోసం నిర్మించుకున్న ఫామ్‌హౌస్ నిర్మాణం నిబంధనలకు లోబడే నిర్మించుకున్నామని మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. నా ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఇటీవల పలు మీడియా సంస్థల్లో వార్తలు రావడం చూశాను. అందుకే ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలనుకున్నాను అని ఆయన అన్నారు. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. నిబందనలను అతిక్రమించి వ్యవహరించలేదు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో నిర్మాణాలు చేపట్టలేదు. ఒక వేళ నా భవనం బఫర్‌జోన్‌లోనో... ఎఫ్‌టీఎల్‌లోనో ఉన్నట్లు నిర్ధారణ జరిగితే... తానే స్వయంగా ఆ భవనాన్ని కూల్చివేస్తానని మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. తన వ్యవసాయ క్షేత్రంలోని భూమికి సంబంధించిన వివరాలు తెలుపుతూ...

మిగతా 2లో

ఎస్సీ,ఎస్టి యాక్ట్, హత్యాయత్నం నేరం నిందితునికి

## జీవిత ఖైదు, రూ.1000 జరిమానా

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 27): వికారాబాద్ జిల్లా, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యా యత్నం ఎస్సి /ఎస్టి యాక్ట్ 2015 కేసులోని నేరస్థునికి ఎల్బి నగర్ కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జ్ భవాని జీవిత ఖైదు, 1000 రూపా యల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబం ధించిన వివరాలిలా ఉన్నాయి. యాలాల మండలం, విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన పిర్యాదుదారుడు నింగగాళ్ళ అంబరప్ప, షేక్ మహబూబ్ ఇద్దరు మిత్రులు. ఇద్దరు కలిసి మెలిసి ఉంటూ కూలీ పని, డ్రైవింగ్ చేస్తూ ఉండేవారు. కాగా షేక్ మహబూబ్ భార్యకి అంబరప్పకు అక్రమ సంబంధం ఉందని అనుమానం పెంచుకొని షేక్ మహబూబ్, అతని కుటుంబ సభ్యులు కక్ష పెంచుకున్నారు. 2020వ సంవత్సరం జూన్ 15వ తేదీన పిర్యాదుదారుని కోడలు వెంకటమ్మ, పిర్యాదుదారుని కొడుకు నవీన్(7) లు కల్లు తీసుకోని రావడానికి వెళుతుండగా మార్గమధ్యలో షేక్ మహబూబ్ తమ్ముడు షేక్ హైమద్ పిర్యాధిదారుని కొడలి దగ్గర నుండి కొడుకు నవీన్ను గుంజుకొని కులం పేరుతో తిట్టుకుంటూ,

మిగతా 3లో

పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి

# చిత్తశుద్ధి లేదు

★ఎస్ఎన్ డిపి నాలా పనులకు నిధులు అడ్డుకోవడం పద్ధతి కాదు

★జల్‌పల్లి నబిల్ కాలనీలో పర్యటించిన సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బిగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 27):పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి నబిల్ కాలనీలో జరుగుతున్న నాలా పనులు నిలిపివేయడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నాలా పనులకు నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

# మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా



– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27) : షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు, 16వ వార్డు, 18వ వార్డుల్లో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యల గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దశల వారిగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి, అభివృద్దే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు పార్టీలకతీతంగా పాదర్శకంగా అర్హులైన పేదవారికి అందేలా కృషి చేయడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, బాబర్‌ఖాన్, వన్నాడ ప్రకాష్‌గౌడ్, వన్నాడ వెంకటేశ్, బచ్చలి నరేష్, చందులాల్, బాల్‌రాజ్‌గౌడ్, సూర్యప్రకాష్, నవీన్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాలు

### – మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలంతా శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలలో భాగంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఎల్లమ్మ దేవతను మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన బోనాల వేడుకలలో గ్రామస్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు విరివిగా కురిసి పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని ఎల్లమ్మ దేవతను కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామ మాజీ కో–ఆర్డినేటర్ మంగళపల్లి నర్సింహ్మ, బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యం యాదవ్, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, స్థానిక నాయకులు గూడెపు జంగయ్య, పోతగళ్ల పెంటయ్య, గురిగల్ల లక్ష్మయ్య, గురిగల్ల రామచంద్రయ్య, కాలే వెంకటేష్,శ్రీరాములు,జంగయ్య, చంద్రయ్య, ముత్తి కృష్ణ, వెంకటయ్య, శేఖర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ చెంచుకాలనీలో ఉరివేసుకొని వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): భార్య గొడవపడి పుట్టింటికి వె ళ్ళిందనే మనస్థాపంతో కూలీపనిచేసుకునే 40యేండ్ల వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కడ్తాల్ మండల పరిధిలోని చెంచుకాలనీలో ఈనెల 26న చోటుచేసుకున్నది. కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు వికారాబాద్ జిల్లా చౌడపూర్ గ్రామానికి చెందిన కుక్కల నర్సింహ్మ(40) సుమిత్ర దంపతులు తమ కుమారుడితో కలిసి గత రెండేళ్ళుగా కడ్తాల్ మండల పరిధిలోని చెంచుకాలనీలో నివాసం ఉంటూ కోశిక వెంకటేష్ ఆవుల షెడ్డులో కూలీ పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే ఈనెల 26న నర్సింహ్మ, సుమిత్ర దంపతులు షెడ్డులో పనిచేసేందుకు వెళ్ళి అదేరోజు మధ్యాహ్నం 2గంటల సమయంలో భార్యాభర్తలు కుటుంబ విషయంలో గొడవపడ్డారు. దీంతో భార్య సుమిత్ర గొడవపడ్డ కారణంగా అక్కడ నుండి చెప్పకుండ పుట్టింటికి వెళ్ళిపోవడంతో మనస్థాపానికి గురైన నర్సింహ్మ సాయంత్రం సమయంలో షెడ్డులో ఎవరూ లేనిది చూసి అక్కడే ఉన్న తాడుతో రేకుల షెడ్‌కు ఉన్న రాడుకు ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి బావమరిది నల్లపోతుల నర్సింహ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం దమ్ముంటే హైడ్రా ద్వారా ఎంఐఎం అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చాలి

★అధికార కార్యక్రమాల్లో తలదురుస్తున్న మాజీ శాసనసభ్యులు కే ఎల్ ఆర్ ★బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): రాష్ట్ర ప్రభుత్వం దమ్ముంటే హైడ్రా ద్వారా ఎంఐఎం అక్రమ సంస్థల నిర్మాణాలను వెంటనే కూల్చాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తూ...కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) అధికార కార్యకలాపాలలో తలదూరుస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్‌ఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాల్లో తలదూరుస్తున్నారని అన్నారు. అధికారుల పనులకు ఆటంకాలు ఏర్పరుస్తూ నిధులు తానే తెచ్చానని అధికారులు తన మాటే వినాలని హెచ్చరిస్తూ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ రియల్ ఎస్టేట్ దందాలు చేస్తూ రాజ్యాంగేతర శక్తిగా కొనసాగుతున్నారన్నారు. ఏ పండుగలు ఎప్పుడు జరుపుకోవాలి బోనాలు అయినా గణేష్ ఉత్సవాలు అయినా ఏడాది పాటు జరిగే అన్ని కార్యక్రమాలు తాను చెప్పినట్లే చేయాలని సంకేతాలు ఇస్తూ అధికారులలో అయోమయాన్ని సృష్టిస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. అధికారులు ఏకపక్షంగా కేఎల్‌ఆర్ ను ప్రోత్సహిస్తే సహించేది లేదని అన్నారు. అధికారుల తప్పుడు విధానాలపై వారి పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అప్పటికి తీరు మారకుంటే కోర్టుకు వెళ్తామని న్యాయస్థానం ద్వారా న్యాయం పొందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కే. సోమేశ్వర్, గాజుల మధు, శ్యామ్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా ఫామ్‌హౌస్

## ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో లేదు

**మొదటిపేజీ తరువాయి...** 'కొత్వాల్‌గూడ రెవెన్యూలోని సర్వే నంబర్ 13లో నా కుమారుడి పేరున 14.14 ఎకరాల పట్టా భూమి ఉంది. ఈ భూములను 1999లో మేము కొనుగోలు చేశాం. ఇరిగేషన్ సహా అన్ని విభాగాల నుంచి అనుమతి తీసుకుని, నిబంధనల మేరకే 2000 సంవత్సరంలో నిర్మాణం చేపట్టాం. చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా కట్టలేదు. ఆ భూమిలో మామిడి తోట కూడా పెట్టాను. ఆవులు, గేదెలు పెంచుతాం. కూరగాయలు పండిస్తాం. ఎలాంటి హంగులు, ఆర్భాటాలకు పోకుండా అక్కడ చిన్న నిర్మాణం మాత్రమే చేపట్టాం. అప్పట్లోనే కొన్ని విమర్శలు కూడా వచ్చాయి. నిజ నిర్ధారణ కోసం అప్పట్లోనే కలెక్టర్‌ను అభ్యర్థించాను. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే కూడా చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో లేదని వారు ఆనాడే నిర్ధారించారు. ఒకవేళ తప్పని తేలితే... రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నట్లు నిర్ధారణ అయితే.. తానే దాన్ని తొలగిస్తాను. మేం ఎలాంటి తప్పు చేయలేదు. ప్రభుత్వ, వివాదాస్పద భూముల జోలికి తాను వెళ్లను. చెరువుకు దూరంగా సొంత భూమిలో చిన్న నిర్మాణం చేపట్టాను. నాకు వారసత్వంగా వచ్చిన భూములు అనేకం ఉన్నాయి. నా సొంత భూముల్లో నుంచే రీజినల్ రింగ్‌రోడ్డు కూడా వెళ్తుంది. అలాంటి నాకు ప్రభుత్వ భూములను కబ్జా చేయాల్సిన అవసరం ఏముంది. ఈ నిర్మాణంపై కేటీఆర్‌కు సరైన అవగాహన లేదు. ఆయన చెప్పుడు మాటలు విని విమర్శలు చేస్తున్నారు. హైడ్రా నుంచి ఇప్పటి వరకు నాకు ఎలాంటి నోటీసులు రాలేదు. ఒక వేళ నిర్ధారించి ఇస్తే... తమ నిర్మాణాన్ని తామే కూల్చేసుకుంటాం. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. ఆయనకు నా పూర్తి మద్దతు ఉంటుంది. మెయినాబాద్‌లోనూ చాలా పెద్ద విల్లాలు ఉన్నాయి. 111 జీఓ పరిధిలో చాలా మంది నిర్మాణాలు చేపట్టారు. అందరికీ వచ్చినట్లే నాకు అనుమతులు వచ్చాయి. వారితో పోలిస్తే నాది చిన్న నిర్మాణం.'అని మీడియాకు వివరించారు.

## బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి భరోసా

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మంకి రామయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి రామయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన కాలే శివశంకర్‌ను హైదరాబాదు ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుం బానికి అండగా తానున్నానని, ప్రభుత్వం ద్వారా ఎల్ఓసి అందే విధంగా చర్యలు తీసుకుంటామని శివశంకర్ తండ్రి శ్రీనుకు భరోసానిచ్చినట్లు ఆయన వివ రిం చారు. పదవులు ఉన్నా, లేకున్నా ప్రజాసంక్షేమే ధ్యేయంగా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు.

## గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

★ఆర్కపల్లి ఎల్లమ్మ దేవతకు పట్టువస్త్రాలు సమర్పించిన డిసిసి కార్యదర్శి, తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27):దైవ చింతనలు, భక్తిభావాలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మాడ్గుల మండలం ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య కోరారు.పేద, ధనిక తేడాలేకుండా గ్రామస్థులందరిచే పూజలందుకుంటున్న గ్రామదేవతల అనుగ్రహం చేకూరి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఆర్కపల్లి గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ, పోతురాజు బోనాల ఉత్సవాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లమ్మ దేవతకు కుటుంబీకులతో కలిసి ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య పట్టువస్త్రాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో కోట మైసమ్మ, బొడ్రాయి దేవతలకు పూజలు నిర్వహించి బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో ఎస్ఎన్ డిపి నాలా పనులను మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్,జల్ పల్లి మున్సిపల్ అధికారులుతో కలిసి పరిశీలించారు.నాలా పనులను ఎందుకు నిలిపి వేశారని కాంట్రాక్టర్ ని ప్రశ్నించారు.తనకు రావలసిన బిల్లు ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే నాలా పనులు నిలిపి వేశానని కాంట్రాక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.పేద ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో నివసిస్తుంది పేద ప్రజలేనని, ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలన్నారు.నబిల్ కాలనీలో జరుగుతున్నటువంటి నాలా పనులకు కాంట్రాక్టర్ కు రావలసిన నిధులు వెంటనే మంజూరు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలు ఎంతో దుర్భర జీవితం అనుభవిస్తున్నారనీ,నాలా పనులు నిలిచిపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి,ఇక్కడి ప్రజలకు విష జ్వరాలతో రోగాల బారిన పడుతున్నారన్నారు. నిలిపివేసిన నిధులను వెంటనే విడుదల చేసి,త్వరితగతన పనులు పూర్తిచేసి,ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ డిపి అధికారులు మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, చైర్మన్ అబ్దుల్లా సాది, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,నబిల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి,ఎస్టి యాక్ట్, హత్యాయత్నం నేరం నిందితునికి

# జీవిత ఖైదు, రూ.1000 జరిమానా

***మొదటిపేజీ తరువాయి...*** తన వెంట తెచ్చుకున్న కత్తితో (నవీన్ )బాలుని శరీరం పైన పొడుస్తూ గాయాలు చేస్తుండగా కోడలు వెంకటమ్మ అల్లరి చేయగా చుట్టూ ప్రక్కల వారు వచ్చి కాపాడారు. అంబరప్ప ఫిర్యాదు మేరకు యాలాల పోలీస్ స్టేషన్లో ఎస్సి, ఎస్టి యాక్ట్, హత్యాయత్నం నేరంలో కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి తాండూర్ డిఎస్పి (ప్రస్తుత కరీంనగర్ కమీషనరేట్ అదనపు డిసిపి) లక్ష్మి నారాయణ ఐఓ గా ఉండి కేసును దర్యాప్తు చేసి కోర్ట్ ముందు కేసు వివరాలు ఉంచగా, ప్రస్తుత డిఎస్పి బాలకృష్ణ రెడ్డి కేసుకు సంబంధించిన ట్రయల్స్ లలో ఎక్కడ కూడా జాప్యం కాకుండా చూశారు. అనంతరం వాదోపవాదనలు విన్న తర్వాత స్పెషల్ సెషన్స్ జడ్జ్ భవాని మంగళవారం నిందితుడు షేక్ హైమద్ కి జీవిత ఖైదు, 1000 రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేవిధంగా ఐఓ (అదనపు డీసీపీ ) లక్ష్మి నారాయణ, ప్రస్తుత డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, ఎపిపి ప్రతాప్ రెడ్డి, సిడిఓ శ్రీశైలం, బ్రీఫింగ్, లైయసన్ అధికారి శ్రీనివాస్ గౌడ్ పని చేశారని, వీరందరిని అభినందించినట్లు ఆయన తెలిపారు.

# గ్రామంలో మధ్య నిషేధానికి గోదుమగూడ గ్రామస్తులు తీర్మాణం

***మొదటిపేజీ తరువాయి...*** అనం తరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నారాయణరెడ్డి తో పాటు పాటు ఎక్సైజ్ సూపర్డెంట్ విజయభాస్కర్ గౌడ్కు మెమొరండం సమర్పించారు. గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని, నిత్యం సమయం అంటూ లేకుండా తాగుబోతుల వలన పొలాలకు వెళ్లే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పక్కనే ఉన్న రిసార్ట్ నుంచి ఉదయం సాయంత్రం అంటూ తేడా లేకుండా వచ్చి గ్రామాలలో బెల్ట్ షాప్ ల వద్ద నాన రభసచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బెల్ట్ షాప్ ల వలన నిత్యం తాగుతూ గ్రామాలలో ఏదో ఒక గొడవకు కారణం అయ్యి ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొడుతున్నారని మహిళలు తీవ్ర అభ్యంతర ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధానికి గ్రామస్తులంతా సహకరించాలని తెలిపారు. మాజీ సర్పంచ్ స్వరూప, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐటి రంగ సంస్థలు వర్క్ ఫ్రం ఆఫీస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి

● ఇన్ఫోసిస్ యాజమాన్యానికి హాస్టల్ నిర్వాహకుల అభ్యర్థన




**ర్యాలీ నిర్వహించిన ఐటి కారిడార్ హాస్టల్స్ అసోసియేషన్ నాయకులు, తదితరులు.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 27) : ఐటి రంగ సంస్థలు కరోనా సమయంలో తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ పెట్టడంతో ప్రత్యేక్షంగా పరోక్షంగా ఆధారపడిన లక్షలాది మందికి ఉపాధి కరువైతుందని, ఇన్ఫోసిస్ పోచారం క్యాంపస్‌లో వర్క ఫ్రం ఆఫీస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్దరించాలని ఐటీ కారిడార్ హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. పోచారం ఇన్ఫోసిస్ క్యాంపస్ ముందు ఐటి కారీడార్ హాస్టల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లే కార్డులు పట్టుకొని అభ్యర్ధన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమనాథ్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కాలం నుండి ఇప్పటి వరకు ఇన్ఫోసిస్ వర్క్ ఫ్రం హోం అమలు చేస్తూ ఇతర రంగ కార్మికుల ఉపాధి గండి కొట్టిందన్నారు. ప్రస్తుతం పది శాతం ఉద్యోగులే ఆఫీసుకు వచ్చి పనిచేస్తున్నారని, దీన్ని నూరు శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు ఆఫీసుకు వచ్చి పనిచేస్తే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సుమారు లక్ష మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. పోచారం అభివృద్ధికి దోహదపడేలా ఇన్ఫోసిస్ యాజమాన్యం తమ అభ్యర్ధను పరిగణనలోకి తీసుకొని ఉద్యోగులను ఆఫీసుకు పిలిపించాలన్నారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఇంటి నుండి పనిచేయడం వల్ల భవన యజమానులకు హాస్టల్ నిర్వాహకులు అద్దె కూడా చెల్లించలేక పోతున్నారన్నారు. ఇప్పటికైనా హాస్టల్ రంగంపై ఆధారపడిన వారితో పాటు ఇతర రంగాల వారికి మేలు జరగాలంటే ఉద్యోగులు ఆఫీస్ నుండే పనిచేయాలన్నారు. స్టార్ గ్రూప్ ఆఫ్ హాస్టల్స్ యజమాని శ్రీనివాస్‌రావు గొట్టిపాటి మాట్లాడుతూ నాడు ఇన్ఫోసిస్ కు 450 ఎకరాలు కేటాయించారని, ఇన్ఫోసిస్ ఉపాధి కల్పించడంలో విఫలమైతే మిగులు భూమి స్వాధీనం చేసుకొని ఇతర ఐటి కంపెనీలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుక వచ్చిన లుక్ ఈస్ట్ పాలసీకి ఈ ప్రాంతం ఎంతో అనుకూలంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి మహీదర్, అసోసియేషన్ సభ్యులు ఆర్‌కె వర్మ, వేణు హాస్టల్ భవన యజమానులు సుధీర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

● మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్రా



**జ్యోతి ప్రజ్వాల కార్యక్రమంలో ముఖ్య అతిధి సుధీర్ సంద్రా, కార్యదర్శి జ్యోతిలు.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 27) : ఇంజనీరింగ్ విద్యార్థులు తమ జీవనశైలిలో క్రమశిక్షణ, పట్టుదల, సమయ పాలన అలపర్చుకుంటే ఉన్నత లక్ష్యాలను అధిగమించవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సాంద్రా అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల పరిధిలోని సిద్దార్ధా ఇంజనీరింగ్ కళాశాల బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సుధీర్ సాంద్రా పాల్గొని కార్యదర్శి జ్యోతి తో కలసి మంగళవారం జ్యోతి ప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కళలను సాకారం



**ఓరియంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు.**

చేసే విధంగా సమయం వృదా చేయకుండా ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యత సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. సమయం ఎంతో విలువైనదని దానిని వృదా చేయకుండా, సామాజిక మాధ్యమాలకు, మత్తు పదార్ధలకు దూరంగా ఉంటూ పాఠ్యంశాలలో నైపుణ్యత సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ దశలోనే జీవితంలో ఉన్నత లక్ష్యయాలను ఏర్పర్చుకొని ఆదిశగా సాదన చేయాలని తెలిపారు. నిత్య సాధనతోనే విజయాలు సొంతమైతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జనార్ధన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ వెంకటేష్, హెచ్ఓడి ఉదయ్ కిరణ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ దొంతి నవీన్, అకౌంట్స్ విభాగం ఆఫీసర్లు సంధ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి రామస్వామి ఆలయ హుండీ లెక్కింపు

● భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 27)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామచివరలో ప్రసిద్ధి చెంది న శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహి ంచారు. 20 రోజులకు రూ28000 వేల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ ఇంచార్జ్ అధికారి నరేందర్ తెలిపాడు అనంతరం ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని సోమవారం రాత్రి జుంటుపల్లి శ్రీసీతారామ చంద్రస్వామి దేవాల యంలో శ్రీకృష్ణుడు అర్ధరాత్రి జన్మించాడని నమ్ముతారు కాబట్టి ప్రజలు అర్ధరాత్రి



శ్రీకృష్ణునికి కృతజ్ఞత భక్తిని చూపించడానికి భక్తులు ఉపవాసం ఉంటారు జన్మాష్టమి పర్వదినాన స్వామివారి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోంది, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వరదారాజ్ జోషిమాట్లాడుతూ.. భగవద్గీత శ్లోకాలు నిత్యం పాటించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన మన భారతీయ సంస్కృతిని మరువకూడదన్నారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణజన్మాష్టమి డోలారోహణం శ్రీకృష్ణని పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తి భావాలను చాటుకున్నారు. భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలు కొడంగల్ ఆనంద్ రావు,ఆలయ చేర్మెన్ హన్మంత్ రావు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జుంటుపల్లి, అక్కంపల్లి భజన మండల సభ్యులు,భక్తులు ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు ,27) : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం, తుర్కపల్లి గ్రామం కు చెందిన రాకేష్ సెర్వి(35), వృత్తి సూపర్ మార్కెట్ బిజినెస్ చేస్తూ జీవిస్తున్నాడు. ఇతడు రాజస్థాన్ రాష్ట్రం నుంచి తుర్కపల్లి కి 14 సంవత్సరాల క్రితం వలస వచ్చి కిరణం షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏప్రిల్ నెలలో తన సూపర్ మార్కెట్ లో ఫైర్ ఆక్సిడెంట్ కావడం వల్ల ఆర్థికంగా నష్టపోయడని తెలిపారు. ఈ విధంగా చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపంతో తుర్కపల్లి లోని తన నివసిస్తున్న ఇంట్లోని సెలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ మేరకు జీనోమ్ వ్యాలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నాలాను ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

● ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 27): నాలాను అక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌కు మారుతినగర్, శ్రీనిధి కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. కాలనీలోని ఈద్గా నుండి కాలనీలోకి వచ్చే రోడ్డుపై నాలాను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాన్ని ఆపాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కృష్ణరెడ్డి, మాధవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, మల్లేష్‌యాదవ్, ఎల్.కృష్ణ, చిత్తారియాదవ్ తదితరులు ఉన్నారు

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## –చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, ఏసీపీ కిషన్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 27): గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, ఏసీపీ కిషన్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం వినాయక ఉత్సవాలు కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులమతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో మండపాల వద్ద వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉండాలని, గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం తాగి మండపాల వద్దకు రావద్దని తెలిపారు. కాలనీవాసులు ఒకేచోట ఏకమై ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాలకు పోలీస్ శాఖ అనుమతి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ అనుమతి తీసుకోవడం వలన తమకు మండలంలో ఎన్ని వినాయక ప్రతిమలు ఉన్నాయని తెలుస్తుందని, ఎన్ని రోజులకు నిమజ్జనం చేస్తారని తెలుపడంతో బందోబస్తు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి పొంది కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, నిమజ్జన కార్యక్రమంలో పోలీస్‌శాఖ, రెవెన్యూశాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో రోడ్డుకు ఒకేవైపులా ఉండేలా చూసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. అనంతరం నిమజ్జనం చేసే చేవెళ్ల పుష్కరిణీ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా పుష్కరిణీ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మోకిల సీఐ వీరాబాబు, ఎస్సై ప్రదీప్, ఏఈ నిజమోద్దిన్, ఎంపీవోలు విఠలేశ్వర్, గిరిరాజు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తిరుపతిరెడ్డి, మధు, నాయకులు విఠలయ్య, పాండు, రాములు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా పరిహారం పొందిన వారిపై చట్టరీత్యా చర్యలు : ఆర్డీవో వెంకట మాధవరావు

**★భూముల రీ సర్వే సిద్దాపూర్‌ను సందర్శించిన టి.జి.ఐ.ఐ.సి, రెవెన్యూ శాఖ అధికారులు ★సిద్ధాపూర్ శివారులో గ్రామ అవసరాలకు 20 ఎకరాల స్థల పరిశీలన**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామ శివారులో పారిశ్రామిక పార్కు భూ సేకరణ పరిహారంలో చోటుచేసుకున్న అవకతవకలపై చర్యలకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) కు అప్పగించిన 314 ఎకరాల స్థలాన్ని మంగళవారం ఆర్డీవో వెంకటమాధవరావు, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, టీజీఐఐసి జేసీ భారత్‌రెడ్డి పరిశీలించారు. పారిశ్రామిక పార్కు కొరకు చేపట్టిన భూసేకరణలో అవకతవకలు జరిగాయని, సిద్దాపూర్ గ్రామస్తుల అవసరాలకు 20 ఎకరాలు కేటాయించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పలుమార్లు కలిసి విన్నవించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ అవసరాల కొరకు 20 ఎకరాలు కేటాయించేందుకు పలు స్థలాలను వారు పరిశీలించారు. టీజీఐఐసికి కేటాయించిన భూముల్లో నుండే ఈ 20 ఎకరాలను వెనక్కి తీసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడారు. భూ సేకరణలో తమకు పరిహారం అందలేదని 25 మందికి చెందిన దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. భూమి లేకుండా అక్రమంగా పరిహారం పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ వెంకటమాధవరావు పేర్కొన్నారు. 20 ఎకరాల కేటాయింపు కోసం టీజీఐఐసీ ఆధ్వర్యంలో రీసర్వే చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలు వస్తాయని, ఉద్యోగ అవకాశాల కోసం అర్హత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కాగా గ్రామ అవసరాలకు భూ కేటాయంపుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపుతున్న ప్రత్యేక చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన డిఈఓ

**★ఎంఈఓ, కెజిబివి ప్రత్యేకాధికారిణి, విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్నభోజనం చేసిన డిఈఓ**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): మాడ్గుల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంతో పాటు మండల పరధిలోని కొల్కులపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను మంగళవారం రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు సిద్ధం చేసిన మధ్యాహ్నభోజన వంటకాలను పరిశీలించి మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్, కెజిబివి ప్రత్యేక అధికారిణి రేఖ, విద్యార్థినీలతో కలిసి ఆయన భోజనం చేశారు. అనంతరం ప్రత్యేక ఆధికాధికారిణి రేఖతో ఆయన కెజిబివిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత నెలలో సరఫరా చేసిన బియ్యం నాణ్యతగా లేక ఇబ్బందులు ఎదురైనట్లు, డీలర్ నుండి గుడ్లు సక్రమంగా అందడం లేదని, విద్యార్థినీల అవసరాలకు సరిపడా నీరు లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రత్యేకాధికారిణి రేఖ డిఈఓ దృష్టికి తెచ్చారు. స్పందించిన డిఈఓ వెంటనే గుడ్లు సరఫరా చేసే డీలర్‌తో ఫోన్‌ద్వారా మాట్లాడారు. అదేవిధంగా మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్ మంగళవారం ఉదయం ప్రార్ధన సమయానికి కెజిబివిని చేరుకోగా ఆ సమయంలో ఇద్దరు ఉపాధ్యాయినీలు మాత్రమే ఉండడంతో మిగతా ఉపాధ్యాయినీలకు హాజరు రిజిస్టర్‌లో సి.ఎల్ నమోదు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని జె.పి నగర్ పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సర్దార్‌నాయక్ తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. డీఈఓ కెజిబివిని సందర్శించిన సమయంలో ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ నాగిల్ల లక్ష్మణ్, కంప్యూటర్ ఆపరేటర్ బి. తిరుపతి, సిఆర్‌పి జలెందర్‌రెడ్డి , కెజిబివి ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు ఉన్నారు.



# కవితకు బెయిల్ రావడంతో సంబురాలు




మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 27): లిక్కర్ స్కాంలో అనవసరంగా విచారణ పెరుతో 5నెలలు కాలయాపన చేసి ఇబ్బందులు పెట్టిన ఈ డి కి కోర్టు బుద్ధి చెప్పిందని సీతారాం దూళిపాళ అన్నారు. మంగళవారం ఎమ్ఎల్‌సి కవిత కి బెయిల్ రావడంతో మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు కూడలిలో బిఆర్ ఎస్ నాయకులు మిఠాయిలు తినిపించుకొని సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, కౌన్సిలర్ నవీన్‌కుమార్, నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందెలక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, ఉపేంద్రనాద్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఆరిఫ్, శ్రీధర్‌గుప్తా, ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్లరమేష్, షేక్ ఆశూశ్ ఆలీ, భాను, ఎం.కృపాకర్, బండి శ్యాంసుందర్, మల్లాపురం శ్రీనివాస్, బెన్ని, శివరాజ్, చంద్రకాంత్, విష్ణుసాయి, ముత్యాలు, జయరాం, మహేష్, సాయి, విజయ్, మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మీ, రేఖా, మంజు, సుమ, సింధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు..



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 27): మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవుతున్న విద్యార్థులకు మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి విద్యార్థుల రవాణా సౌకర్యార్థం కోసం సోంత నిధులతో 300 మంది విద్యార్థులకు బస్‌పాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్, కుమార్, ఆర్‌టిసి హెచ్‌సియు డిపో సూపర్‌డెంట్ లక్ష్మీ, మధు, బాబురావు, రవి, మణికొండ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసీ రాఘవరెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, బిజెపి బిసి విభాగ్ నాయకులు శివకుమార్, బాల్‌రెడ్డి, శివరామ్‌రెడ్డి, బి. సదానందం, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవితకు బెయిల్ రావడంపై బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడం పట్ల షాద్‌నగర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని ముఖ్యకూడలిలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నటరాజ్ ఆద్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు టపాసులు కాలుస్తూ, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ముందుగా ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నటరాజ్ మాట్లాడుతూ.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను అక్రమంగా 166 రోజులు జైల్లో పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. సుప్రీం కోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఎలాంటి సంబంధం లేదని, రాజకీయ కుట్రతోనే కేసులో ఇరికించినట్లు ఆరోపించారు. కవిత జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారని, తెలంగాణ ప్రజల ఆశీస్సులు ఆమెకు ఉన్నాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, పిల్లి శేఖర్, శంకర్, గుడ్డు యాదవ్, మామిడిపల్లి శరత్ కృష్ణ, గుండు అశోక్, కంది రఘు గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు 27)ః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలు సిపిఐ రాష్ట్ర సహాకారదర్శి బాల మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎన్ బాల మల్లేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షర్టులు లేకుండా రెండు రక్ష రూపాయల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువగా తీసుకున్న అప్పును పరిగణలోకి తీసుకోకుండా వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణిలో వాస్తవంగా వ్యవసాయం చేస్తున్నటువంటి రైతుల భూములను ధరణిలో నమోదు చేయకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సిహెచ్ దశరథ్, శ్యామల వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ... వాస్తవంగా సాగు చేసుకుంటున్న భూముల రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ... షామిర్పేట్ లోని సర్వే నంబరు 1266 గల ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బొమ్మరాశి పేట సర్వే నంబర్ 322, కీసర మండలంలోని చీర్యాల గ్రామంలోని సర్వే నెంబర్ లు 74, 152లలో వాస్తవంగా సాగు చేసుకుంటున్నారు. రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . షామిర్పేట మండలంలోని షామిర్పేట గ్రామంలో సర్వేనెంబర్ 207 ఒక ఎకరం భూమిని విరాసత్ చేయాలని కోరుతూ షామిర్పేట మండలంలో సీలింగ్ ల్యాండ్ భూమి 102 ఎకరాల లో డిగ్రీ జూనియర్ కళాశాల, ఏర్పాటు చేయాలని స్కూల్ గ్రౌండ్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం జరిగేలా అదేవిధంగా ఇండ్ల స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్రయ్య, కనకయ్య, బాలయ్య, సిపిఐ మండల కార్యదర్శిలు డిజి. నరేందర్ ప్రసాద్, కె సహదేవ్, టి. యాదయ్య గౌడ్, టి. రాములు గౌడ్, యాదగిరి, ఎన్. కృష్ణ, మహిళా సమాఖ్య నాయకురాలు ఎం. రాజేశ్వరి, బీకేఎంయు జిల్లా నాయకులు నరేంద్ర చారి, బీర్ల సత్తయ్య, ఆంజనేయులు, కమలమ్మ, కౌసల్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ కి మెమోరండం సమర్పించారు.

# భవనంపై భవనం...కీసర హస్వీత అక్రమాల భాగోతం

● కీసర గ్రామపంచాయతి ఆదాయానికి లక్షల్లో గండికోడుతున్న వైనం ● అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు...గుట్టుచప్పుడు కాకుండా యదేశ్చగా బహుళ అంతస్తులు ● హస్వీత అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు



ఎలాంటి అనుమతులు లేకుండా హస్వీత యాజమాన్యం నిర్మిస్తున్న బహుళ భవనం.




కీసర గ్రామ పంచాయతి కార్యాలయం.

కీసర,మేజర్న్యూస్ః కీసర హస్వీత భవనం అక్రమ నిర్మాణాలకు గ్రామ పంచాయతి చల్లని చూపు నిండుగా ఉన్నట్లే కనిపిస్తుంది. కీసర గ్రామపంచాయతి ఇక నుండి మున్సిపల్ లేదా గ్రేటర్‌లోకి వీలినం అనే సంకేతాలు రోజురోజుకు బలపడుతుండటంతో అందుకు తగ్గటుగానే గ్రామపంచాయతి అధికారి, బిల్ కలెక్టర్ల బృందం పావులు కదుపుకుంటున్నట్లు తెలుస్తుంది. దీపం ఉన్నట్లే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సమేతకు తగ్గటుగా ఓ ప్రణాళికను తయ్యారు చేసుకొని మరి అక్రమార్కులపై చల్లని చూపును చూపిస్తున్నట్లు కీసర గ్రామస్థులు బహిరంగంగా పేర్కొంటుండటం విశేషం. కీసర గ్రామపంచాయతి ఆదాయానికి లక్షల్లో గండి....కీసర దాయర రెవన్యూ పరిధిలోని నిర్మించిన నాటి హస్వీత కళాశాల నేడు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా ఇష్టానికి బహుళ అంతస్తులు నిర్మిస్తుంది. నాడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సంక్షేమ శాఖల భవనంగా లీజుకు తీసుకున్న దానిని తదనంతరం నేడు గురుకులంకు లీజుకు భవన యాజమాన్యం ఇచ్చింది. కాగా కీసర దాయర సర్వే నెంబర్ 172లో నిర్మించిన భవనంకు గ్రామపంచాయతి నుండి జి+1అనుమతులు పొందిన ఇష్టానికి మరో రెండు అంతస్తులను నిర్మిస్తుంది. మొత్తంగా జి+4 నిర్మాణాంతో పంచాయతికి లక్షల్లో భవన యాజమాన్యం గండికొడుతున్న కీసర గ్రామపంచాయతి సిబ్బంది ఆటువైపు కనీసం వెళ్లెందుకు ధైర్యం చేయడం లేదంటే వారి పనితీరు ఏపాటితో అర్థం చేసుకోవచ్చు. 28గదులతో అదనంగా రెండు ఫ్లోర్లు నిర్మిస్తున్నాడని అందులో ఆ భవనం కీసర గ్రామపంచాయతికి పన్ను సైతం సరిగా చెల్లించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్... హస్వీత భవన యాజమాన్యం కీసర గ్రామపంచాయతికి లక్షల్లో గండి కోడుతూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని వాటిపై చట్టపరమైన చర్యలు జిల్లా పంచాయతి అధికారులు తీసుకోవాలని కీసర గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయులు లేక మూతపడిన పాఠశాల..!



ఉపాధ్యాయులు లేక మూతపడిన ఆశమ్మకుంట తండా పాఠశాల

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ తండా ఆశమ్మకుంట తండా ప్రాథమిక పాఠశాల గత 15 రోజులుగా ఉపాధ్యాయులు లేక మూత పడిందని తండావాసులు ఆరోపించారు. పాఠశాలలో 15 మంది విద్యార్థులు ఉండగా పాఠశాలలో పని చేస్తున్న ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఇటీవలే బదిలీపై వెళ్లడంతో తాత్కాలిక ఉపాధ్యాయుడిని నియమించినా..ఆ ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడంతో పాఠశాల మూతపడిందన్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థుల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంఈవో రాంరెడ్డిని వివరణ కోరగా పాఠశాల ఉపాధ్యాయుడు రెండు రోజులు సెలవుపై వెళ్లాడని తెలిపారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన రాజు




అవార్డును అందుకుంటున్న రాజు

పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27)ః డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాజు ఎంపికైనట్లు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కిషన్ తెలిపారు. హైదరాబాదులో నేషనల్ అంబేద్కర్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సంక్షేమం అభివృద్ధి కొరకు పని చేసే వారిని గుర్తించి ప్రతి ఏటా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 వసంతాలు గడిచిన ఎన్నో రాజకీయ పార్టీలు కొత్త నాయకులు పుట్టుకొచ్చిన గూడెలు తాండాలు ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు ప్రజా సంఘాలు నాయకులు ఉద్యమకారులు బీద బిక్కి ప్రజలకు కనీస అవసరాలు అయినా కూడు గూడు, విద్యా వైద్యం న్యాయం అందేలా చూడాలని తెలిపారు అనంతరం అంబేద్కర్ అవార్డు గ్రహీత రాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ నేషనల్ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు బహుజన సాహిత్య అకాడమీ వారు తన సేవలను గుర్తించి నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతం కో-ఆర్డినేటర్ విష్ణు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ధానాలకన్నా అన్నదానం మహా గొప్పది

● నజీర్ సేవలు భేష్ ● కొనియాడిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



అన్నదానం లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 27) అన్నీ దహనాల కన్న అన్నదానం మహా గొప్పది అని ప్రతి ఒక్కరూ సేవ చేయడానికి ముందుకు రావాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి అవరణలో అంబులెన్స్ డ్రైవర్ నజీర్ చేపట్టిన అన్నదానం కార్యక్రమాన్ని మంగళవారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు ఏళ్ళు గా నజీర్ ప్రతి రోజు ఉదయం పూట అల్పాహారం పేద ప్రజలకు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అల్పాహారం ఇవ్వడం ఎంతో గొప్పతనం అని ఆయన అన్నారు. నజీర్ ఇతరులకు ఆదర్శం అని ప్రతి ఒక్కరూ సేవ చేయడానికి ముందుకు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, అనిల్, నర్సింహులు, బంటు వేణుగోపాల్, అబి భ్ లలా, అన్నదానం దాత నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో.. పాపం..!

● వీధి కుక్కల దాడిలో జింక మృతి



మృతి చెందిన జింక

పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27)ః పూడూరు మండల కేంద్రంలోని దామగుండం ఆటవి ప్రాంతంలో కుక్కల దాడిలో వన్నె ప్రాణి జింక మృతి చెందడం కలచివేసిందని జంతు ప్రేమికుడు పేట శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. గుండం ప్రాంతంలో నీరు తాగి సేద తీరుతున్న సమయంలో దాడి చేసి ఉండవచ్చని అన్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు మేకలను సాధు జంతువులను చిన్న పిల్లలను చంపుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఎన్నో జింకలు కుక్కల దాడిలో మృతి చెందాయని తెలిపారు. ఫారెస్ట్ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వన్యప్రాణులను సాధు జంతువులను కాపాడాలని కోరారు.

సూర్య



# నార్సింగి గ్రామంలోని చెరువులను కాపాడాలి

▶▶ తహసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేసిన జల్లి వెంకటేష్ ముదిరాజ్ ▶▶ చెరువు స్థలంలో పార్కుని ఏర్పాటుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి అవినీతి సొమ్ముకు ఆశపడి చెరువుల స్థలాలని ప్రవేటు వ్యక్తులకు అప్పచెప్పుతున్న నార్సింగి మున్సిపల్ అధికారులు. ▶▶ నార్సింగి పై హైడ్రా దృష్టి పెట్టి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్(ఆగస్టు 27) : నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో. ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 175 లోని నల్లచెరువు, చింతల గుట్టలోని సర్వే నెంబర్ 152లో 5 .18 ఎకరాల పెద్ద చెరువు, దీంతోపాటు సర్వేనెంబర్ 151 లోని 4 . 14 ఎకరాల చిన్న చెరువు కబ్జాకి గురయ్యాయి అని వాటిని రక్షించాలని మంగళవారం గండిపేట్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసి సమస్యను వివరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జల్లి వెంకటేష్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి గ్రామంలో చెరువులు, కుంటలు, నాళాలు చాలావరకు కబ్జాకి గురయ్యాయని అన్నారు. చింతల గుట్టలోని చిన్న చెరువులో ఏకంగా పార్కుని మరియు వాటర్ ట్యాంక్ ని నిర్మించిన మున్సిపల్ అధికారులు. చెరువు స్థలంలో పార్కుని వాటర్ ట్యాంక్ ని ఎలా నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులు లేఅవుట్లు చేసే క్రమంలో వాటికి అనుమతులు ఇచ్చే అధికారులు పార్కులు కమ్యూనిటీ హాల్ కి స్థలాలను వదిలిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలి. అలాకాకుండా అధికారులు లక్షల రూపాయల ముడుపులను తీసుకొని ఈ స్థలాల ఆనుకొని ఉన్న చెరువు స్థలంలో పార్కులను ఏర్పాటుచేసి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు. ఇలా అధికారుల కాసుల కక్కుర్తి కారణంగా రియల్టర్లు ఆ స్థలాలను విక్రయించి కోట్ల రూపాయలు స్థలాలను కొల్లగొడుతున్నారు.ఈ కోవలోనే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రధాన కూడలిలోనీ చింతలగుట్ట ప్రాంతానికి చెందిన 4.14 ఎకరాల చిన్న చెరువులో మున్సిపల్ అధికారులు మంచినీటి రిజర్వాయర్ మరియు పార్కుని ఏర్పాటు చేశారు. చెరువు స్థలంలో పార్కుని రిజర్వాయర్ నీ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే చెరు స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా శాఖను ఏర్పాటు చేసి ఓ ఆర్ ఆర్ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం కబ్జా రాయలతో కుమ్మక్కయి రాష్ట్రంలోని చెరువులను నాళాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్ గ్రామంలోని నల్లచెరువు, చింతలగుట్ట లోని చిన్న చెరువు పెద్ద చెరువు దాదాపుగా కబ్జాకి గురయ్యాయని అన్నారు. ఈ చెరువుల స్థలాలలో బహూళ అంతస్తుల నిర్మాణాలను సైతం చేపట్టారని .ఆ నిర్మాణాలను తొలగించి చెరువులను సంరక్షించాలని దీంతోపాటు అనుమతులు ఇచ్చిన అధికారుల పైన మరియు నిర్మాణదారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ నార్సింగి మున్సిపాలిటీ పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చెరువులను నాళాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డతాండలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

★మూడురోజులుగా విద్యుత్ సరఫరా లేక తాండవాసులు ఇబ్బందులు పడుతున్నారు ★విద్యుత్ సమస్యను వివరించిన తాండనాయకులు రవీందర్‌నాయక్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 27): మూడురోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి తమ తాండవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తాండనాయకులు రవీందర్‌నాయక్ తెలిపారు. విద్యుత్ సరఫరా లేక చిన్నారులు మొదలు వృద్ధుల వరకు ఇబ్బందులు పడుతుండగా రాత్రిపూట పాములు, తేళ్ళ వంట క్రిమికీటకాలు, విషపురుగుల భయంతో అల్లాడుతున్నట్లు మేడిగడ్డ గ్రామపంచాయతికి ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాయం నుండి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తాండవాసులతో కలిసి మంగళవారం రవీందర్‌నాయక్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా తమ మేడిగడ్డ తాండలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, అధికారులకు పలుమార్లు విన్నపించినా ఫలితం లేదని ఆయన మండిపడ్డారు. మేడిగడ్డతాండలో నెలకొన్న విద్యుత్ సమస్యను త్వరగా పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రామపంచాయతి ప్రజలందరితో కలసి విద్యుత్‌శాఖ ఏడిఇ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. సమస్యను వివరించిన సమయంలో రవీందర్‌నాయక్‌తో పాటు గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు క్యామ పరమేశ్వర్, నాయకులు శంకర్ నాయక్, సేవ్య



నాయక్, రమేష్‌నాయక్, కృష్ణనాయక్, రమ్మా రాథోడ్, హరిలాల్ నాయక్, రమేష్ నాయక్, జైరామ్ నాయక్ , సాయికుమార్ నాయక్ తదితరులున్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థలపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలి

–పీడీఎస్‌యూ నాయకులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలి – పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః శ్రీచైతన్య విద్యాసంస్థల అవినీతిపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు పంబలి ప్రభాస్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పీడీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీచైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి లక్షల రూపాయాల ఫీజులు వసూల్ చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతూ ర్యాంకుల కోసం, మార్కుల కోసం విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థల్లో హాస్టల్‌లో గతంలో కుళ్లిన కూరగాయాలతో వంటలు వండుతున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని,తప్పుడు డాక్యుమెంట్లతో అనుమతులు పొందారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫైర్, గ్రౌండ్, అర్హత గల టీచర్లు, సిబ్బందికి పీఎఫ్ చెల్లించడం లేదని ప్రభుత్వానికి చెల్లించిన ట్యాక్స్‌లపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 2025–26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో పీడీఎస్‌యూ నాయకులపై పెట్టిన కేసులను శ్రీచైతన్య యాజమాన్యం వెనక్కి తీసుకోవాలన్నారు. పోలీసులు అత్యుత్సాహం చూపకూడదన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే దశల వారిగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు న్యాలట ఆశోక్,మహేందర్, మురళి, బురాన్ అలీ, అజయ్, బబ్లు, రఘురాం, ఆశోక్ తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనం పథకానికి నిధులు పెంచాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః మధ్యాహ్న భోజనం పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కె.వై ప్రణయ్, బి.శంకర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడం మానుకోవాలన్నారు. ఆ వ్యవస్థను ప్రైవేట్ పరం చేయడం అంటే పేద పిల్లల నోటికాడి ముద్దను లాక్కోవడమేనని, కార్మికులను రోడ్డు పాటు చేయడమేనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వచ్చాక పిల్లలకు ఓ పూట భోజనం అందుతుందని, వారికి కొంతమేర పౌష్టికాహారం అందుతుందన్నారు. డ్రాపౌట్స్ తగ్గడంతో పాటు పిల్లలు శ్రద్ధగా క్లాసులు వింటున్నారని చెప్పారు. కానీ కేంద, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకానికి ఇచ్చే నిధులను ఏటా తగ్గిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు కోడ్‌లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సివిల్ సప్లయ్ ద్వారా సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 26వేల కనీస వేతనం వ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, స్టాలిన్, వంశీ, అరుణ్, శ్రీనివాస్, సంధ్య తదితరులు ఉన్నారు.

# మాడ్గులలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయం ఎదుట ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా చిన్నారులు మొదలు యువకులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, కోనాపురం రాజు, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు చంద శ్రీనివాస్‌గుప్త, గ్రామ నాయకులు సిద్ధగోని యాదయ్య తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , భక్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా... నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరువుల సర్కిల్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సంబరాలు చేసుకున్న .మంచిరేవుల బి.ఆర్. స్ పార్టీ కార్యకర్తలు, నాయకులు..సి. ఎచ్. సాయి కుమార్, వినోద్, అప్ప ,నిరుడి స్వామి, జైరామ్ , అనిల్ కుమార్, ఉదయ్ కుమార్, డీ. రాజశేఖర్, పడాల సురేష్ , రాజనీకాంత్, సంతోష్ , పిసారి ప్రభు.. తదితరులు. పాల్గొన్నారు.
గండిపేట్, మేజర్ న్యూస్(ఆగస్టు 27) :

# రాకొండ, తిమ్మాయి పల్లి మండల ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఎంపీడీవో మహేష్ బాబు



రాకొండ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో మహేష్ బాబు.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః రాకొండ, తిమ్మాయి పల్లి మండల ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఎంపీడీవో మహేష్ బాబు. దోమ మండల పరిధిలోని రాకొండ, తిమ్మాయిపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవో మహేష్ బాబు, మండల నోడల్ అధికారి వెంకట్ సందర్శించడం పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు ఏమైనా మౌలిక వసతులు కావాలంటే తమను సంప్రదించాలని సూచించారు.దోమ మండల నోడల్ ఆఫీసర్ వెంకట్ విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్



తిమ్మాయిపల్లిలో మండల ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీవో మహేష్ బాబు.

నిర్వహించాలని, ఎఫ్ఏ 1 మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని, విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ హాజరును సకాలంలో నమోదు చేయాలని, మధ్యాహ్న భోజన వివరాలను సకాలంలో పంపించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. తదనంతరం తిమ్మాయపల్లిలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాకొండ, తిమ్మయిపల్లి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రఘుపతి,నర్సిములు , పాఠశాల ఉపాధ్యాయురాలు క్రాంతి కుమార్, చెన్నయ్య , భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

● మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్ ● 1 కోటి 20 లక్షల ప్రత్యేక నిధులతో శంకుస్థాపనలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 27)ః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్ లు అన్నారు.ఈ మేరకు మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల లో అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి 10 కోట్ల



ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో అందులో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కి 1 కోటి 20లక్షల నిధుల మంజూరుతో 1,4,6,13,17,18,23 డివిజన్లలో కమ్యూనిటీ హాల్స్,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పులను సరిద్దితూ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తూ బోడుప్పల్ నగరాన్ని ప్రగతి పథంలోకి దూసుకెళ్లేలా పనులు చేపడుతామణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు, పులగండ్ల హేమలత జంగా రెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల అనిత యాదగిరి, బింగి జంగయ్య యాదవ్,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,సుమన్ నాయక్, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎంతో గానో మేలు జరుగుతున్న సిఎం రిలీఫ్ ఫండ్ నిదులు

● ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



ఎల్ ఓ సి ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 27)ః పేద మధ్యతరగతి ప్రజలకు సి ఎం రిలీఫ్ ఫండ్ నిదులు ఎంతగానో మేలు జరుగుతుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన చెప్పారు. తాండూరు లో నీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు సాయి పూర్ కు చెందిన రాములుకు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన ఎల్ ఓ సి నీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు పేద ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పెద్ద పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స కోసం వెళ్ళిన వారు సి ఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని అని అందుకు గాను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఉండే సిబ్బందిని సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పట్లోల్లా నర్సింహులు, బాధిత కుటుంబానికి చెందిన వారు ఉన్నారు.

# ఘనంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



పూడూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః పూడూరు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పి ఎస్ సి ఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుభాష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న వయసులోనే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. మునుముందు వారికి మరెన్నో రాజకీయ పదవులు దక్కాలని ఆకాంక్షించారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని కోరుకుంటున్నారు తెలిపారు.

# ఘణంగా కార్పొరేటర్ కౌడే పోచయ్య జన్మదిన వేడుకలు



కార్పోరేటర్ కౌడే పోచయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 27)ః పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్యజన్మదిన వేడుకలు మంగళవారం తన నివాసం లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్పొరేటర్లు అమర్ సింగ్,పిట్టల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు బండారి రవీందర్ బైటింటి ఈశ్వర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి,అయిలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్‌చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 27)ః పరిగి నియోజకవర్గంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవం ఐదు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ వారి సమక్షంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో ఉన్న వికలాంగుల అందరికీ ఉపాధి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. పరిగి నియోజకవర్గంలో వికలాంగుల భవనం ఓపెనింగ్ చేసి వికలాంగులకు అప్పచెప్పాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు చంద్రయ్య, దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య, లక్ష్మయ్య, వికారాబాద్ మండల్ కార్యదర్శి ఇబ్రహీం, నర్సింలు, సభ్యులు నారాయణ, హరిజన లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా పట్టివేత



పట్టుబడ్డ గుట్కా ప్యాకెట్లు

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః పెద్దేముల్ మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామంలో పెద్ద మొత్తంలో నిషేధిత గుట్కా పాకెట్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నమ్మదగిన సమాచారం మేరకు పెద్దేముల్ పోలీసు వారు గోపాల్ పూర్ గ్రామం బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచులతో కనబడంతో అతని విచారించగా పేరు బోయిని శ్రీకాంత్ తండ్రి యాదప్ప, నివాసం పెద్దెముల్ గ్రామం అని తెలిసింది. తనిఖీ చేయగా అతని వద్ద సుమారు 11,360 గుట్కాలు లభించినాయి. వీటి విలువ సుమారు రూ. 28,620 అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఇట్టి గుట్కాలు కర్ణాటక రాష్ట్రం కుంచారం గ్రామం నుండి పెదేముల్ గ్రామానికి తరలిస్తుండగా పెద్దే ముల్ ఎస్ ఐ గిరి మరియు తన సిబ్బంది కలిసి పట్టుకున్నారు.పై వాటిని పెద్దేముల్ ఎస్సై గిరి పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వార్డులను గ్రామ పంచాయతీలుగా గుర్తించండి

● జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి విన్నతి పత్రం అందజేసిన ప్రజలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27)ః గత ప్రభుత్వంలో వికారాబాద్ మున్సిపల్ లో విలీనమైన గ్రామపంచాయతీలను మళ్లీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి మున్సిపల్ వార్డులుగా ఉన్న వాటిని మళ్ళీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హాయంలో గ్రామపంచాయతీలుగా ఉన్న దన్నారం,మద్గుల్ చిట్టంపల్లి,గుడుపల్లి, బూరుగుపల్లి, కొంపల్లి, గేరిగెట్ పల్లి గ్రామాలను వికారాబాద్ మున్సిపల్ లో విలీనం చేసింది. అయితే ఆ వార్డులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో మళ్ళీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా వికారాబాద్ మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ లో విలీనమైన గ్రామపంచాయతీలను మళ్లీ గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తే ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మళ్లీ గ్రామపంచాయతీలు గా గుర్తించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వెనకబడటానికి కారణం గత ప్రభుత్వాలే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఆయా వార్డు ప్రజలు ఉన్నారు.

# గణేష్ నవరాత్రోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● పీస్ కమిటీ సమావేశంలో కడ్తాల్ సి.ఐ శివప్రసాద్



పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న కడ్తాల్ సి.ఐ శివప్రసాద్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27): గణేష్ నవరాత్రోత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి శాంతయుత వాతావరణంలో జరుపుకోవాలని కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ కోరారు. గణేష్ ఉత్సవమండపాల ఏర్పాటు మొదలు, నిమర్జనం వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఉత్సవకమిటీలు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ మొదటివారంలో జరుగనున్న గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కడ్తాల్ మండల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సి.ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ఉత్సవకమిటీల నిర్వాహకులు హాజరయ్యారు. ఈసందర్భంగా గణేష్ ఉత్సవకమిటీలన్ని విధిగా తమ వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉత్సవమండపాలకు నిర్ణీత రుసుము చెల్లించి విద్యుత్‌శాఖచే కనెక్షన్ పొందాలని సూచంచారు. రాత్రి 10గంటలు దాటిన తర్వాత ఎలాంటి సౌండ్ సస్టమ్‌ను అనుమతించబడదని, నిమర్జనోత్సవంలో డి.జె సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదని ఆయన వివరించారు. ఈ సమావేశంలో కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి, కడ్తాల్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మక్తమాధారం తాజా మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మండల కోఆప్షన్ మాజీ సభ్యులు జాంగిర్ బాబా, నాయకులు చేగూరు వెంకటేష్, లక్ష్మయ్య, ఉత్సవకమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయాన్ని అంధజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 27) : పట్టణంలోని ఖాజీపుర కాలనీకి చెందిన మెకానిక్ అన్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అంధజే శారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి అనారోగ్యంతో మృతి చెందిన అన్వర్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్వర్‌కు భార్య ఐదుగురు కూతుళ్లు ఉన్నారని, పేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అంధజేశారు. అంతేకాకుండా డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సింగారం సుదర్శన్, బుడ్డ నర్సింహా, పట్టణ లారీ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్, జాఫర్, షాకీర్, సలీం, బాబు, లక్ష్మణ్, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు సిఐటియులో చేరిక

● ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..... అల్లి దేవేందర్



మొయినాబాద్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అజీజ్ నగర్ ఆటో కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో సిఐటియు చేరారు ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల కేంద్రంలోని అజీజ్ నగర్ ఆటో స్టాండ్ కార్మికులు సీఐటీయూలో చేరడం శుభ పరిణామమని ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు ప్రకటించిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు యేసు.చెన్నయ్య. బాబు. విక్రమ్. రవి.రాజేందర్. మహేందర్. చిన్న రవీందర్. సాయి.ఉస్మాన్.కృష్ణ. మోబిన్. ఇస్మాయిల్. హైమద్.నరసింహ.సూరి. జగ్గు. వినోద్. పెంటయ్య. శ్రీరాములు. మోయిన్ హుస్సేన్. వెంకటేష్.. డి రవి.కే అనిల్ సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ భువన నిర్మాణ కార్మిక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు ముంజ గళ్ళ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన దొంగ ఎంకేపల్లి గ్రామస్తులు



ఎంపి కొండాకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః చేవెళ్ల పార్లమెంట్ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మంగళవారం బంజారాహిల్స్ లోని తన కార్యాలయంలో దొంగ ఎంకెపల్లి గ్రామస్థులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని బీజేపీ దోమ మండల మాజీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు దొంగ ఎంకెపల్లి గ్రామంలో అన్యాక్రాంతమైన సంజీవ స్వామి దేవాలయ భూములను కాపాడాలని మెమోరండం అందించారు. స్పందించిన ఎంపి విశ్వేశ్వరరెడ్డి దేవాలయ భూముల అక్రమణలో ఎంతటి వారైనైనా ఉపేక్షించేది లేదని, నా పార్లమెంట్ పరిధిలో ఆక్రమణ పరిధిలోని దేవాలయ భూములను పరిష్కరిస్తానని తెలుపుతూ వెంటనే సంబంధిత కలెక్టర్ కు దేవదాయ శాఖకు రిఫర్ చేశారు. అనంతరం దొంగ ఎంకేపల్లి గ్రామాన్ని సంజీవ్ నగర్ గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కిష్టారెడ్డి బీజేపీ నాయకులు ఆంజనేయులు నర్సిములు, నాగేంద్రం,చెనయ్య,తీర్పత్తయ్య,తదితరులు పాలుగోన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తాం

● విద్యుత్ ఏ.ఇ రాంచంద్రయ్య.



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు27): అనివార్య కారనాలవలన ఏదైన ఇబ్బందులు జరిగి ఉండవచ్చుననీ ప్పటి నుండి విద్యుత్ సమస్యలు రాకుండా ఏలాంటి విద్యుత్ అంతరాయం జరుగకుండా బచూస్తామనీ మర్పల్లి ఏ.ఇ రాంచంద్రయ్య,లైన్‌మెన్ కృష్ణలు తెలిపారు. మర్పల్లి మండల కేంద్రంలోని సబ్‌స్టేసన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సరైనా సిబ్బంది లేక కొంత అంతరాయం జరిగిన ఇక నుండి తమ సిబ్బందితో మండలంలోని ఏగ్రామంలో కూడా విద్యుత్ అంతరాయము లేకుండా జాగ్రత తీసుకుంటామనీ వారు పేర్కోన్నారు. గృహోపకరనాలతో పాటు రైతులకు కూడా ఏలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రతలు తీసుకుంటామనీ వారు తెలిపారు. మర్పల్లి ఎడ్ క్వాటర్‌లో కూడాఏలాంటి ఇబ్బందులు లేకుండా 24 గంట లు కరెంట్ సరఫరా అయ్యేలా చూస్తామనీ ఫాం హౌజ్‌కు పూర్తి అనుమతులతోనే విద్యుత్ మంజూరి ఇచ్చామనీ వారు పూర్తి బిల్లు చెలిస్తున్నాడనీ టౌన్‌కు ఫాంహౌజ్‌కు ఏలాంటి సంబందం లేదనీ ఇందులు ఎవ్వరు ఏలాంటి అపోహాలకు పోవద్దనీ వారు తెలిపారు.

# సాంకేతిక సమస్యలతో రుణమాఫీ ఆలస్యం

● రైతు వేదిక భవనంలో రైతునేస్తం కార్యక్రమం

● హాజరైన నాయకులు, అధికారులు



పూడూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 27)ః సాంకేతిక సమస్యలతో పలువురు రైతులకు రుణమాఫీ ఆలస్యం అవుతుందని పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన రైతులందరికీ ఏకాకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేవిధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ..వరి పంటలో ప్రస్తుత కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు వెంకట్ రెడ్డి శాస్త్రవేత్తలతో నేరుగా పంట సమస్యలను వివరించారు. డిఎఓ పంట రుణ మాఫీ రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డివిజన్ అధికారిని శ్రీమతి లక్ష్మి కుమారి, ఏ ఓ తులసిరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, మండల రైతులు భాస్కర్ లింగప్పా, భూపతి రెడ్డి, యాదగిరి గౌడ్,నర్సింలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలి

## ★రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్‌కు వినతి ★మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): కబ్జాదారుల నుండి కాపాడాలని కబ్జా చేసిన వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మీర్పేట్

కార్పొరేషన్ కార్పొరేటర్లు కలెక్టర్ శశాంక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడు చెరువులు ఉన్నాయి. పెద్ద చెరువు, చంధ చెరువు, మంత్రాల చెరువు అట్టి చెరువులో ప్రభుత్వ స్థలాలను నాళాలను బఫర్ జోన్లలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని మీర్పేట్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్ ముత్తంగి కరుణానిధి శ్రవణ్ కుమార్ లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బఫర్ జోన్ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని కబ్జా చేసిన వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. కబ్జాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని త్వరలోనే కబ్జాకు గురైనటువంటి స్థలాలను తొలగించి ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# ఆటో నుండి పడిపోయిన 25 తులాల అభరణాల బ్యాగు

## ★60 నిమిషాల్లో ఛేదించిన మీర్‌పేట్ పోలీసులు ★ మీర్‌పేట్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): సోమవారం ఉదయం 11 గంటలకు ప్రాంతంలో జిల్లెలగూడ గాయత్రి నగర్ నివాసం నుండి మడ్డి వనజ కుటుంబ సభ్యులతో కలిసి రెడ్డి బ్రదర్స్ దగ్గరలోనున్న శారద నగర్ లో వారి బంధువుల ఫంక్షన్ కు వెళ్లి తిరుగు ప్రయాణంలో సుమారు 25 తులాల బంగారు ఆభరణాలు గల బ్యాగును పట్టుకొని ఆటో ఎక్కి ఇంటి దగ్గర దిగారు. ఆ తరువాత ఆమె చూసుకోగా బంగారు ఆభరణాలు కనిపించలేదు అని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన చోటు చేసుకోవడంతో బాధితులు మధ్యాహ్నం మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు మీర్పేట్ డిటెక్టివ్ (డి ఐ ) గౌరీ నాయుడు వివరాల ప్రకారం క్రైమ్ సిబ్బంది వెంటనే వారు వచ్చిన రోడ్డు పక్కన ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా అట్టి బంగారు ఆభరణాలు గల బ్యాగు క్రాంతి నగర్ గ్రౌండ్ కర్మన్ఘాట్ వద్ద పడిపోగా వెనకనుంచి వచ్చే ప్యాసింజర్ ఆటో డ్రైవర్ వాటిని తీసుకొని వెళ్ళిపోయారని ,మరలా సీసీ కెమెరాలు పరిశీలించి ఆటో డ్రైవర్ అతని ఇల్లు గుర్తించి అట్టి బంగారు ఆభరణాలు గల బ్యాగును స్వాధీనం చేసుకొని బాధితురాలు వనజకు అందజేయడం జరిగిందిని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఒక గంటల వ్యవధిలోనే ఛేదించి 25 తులాల గల



బంగారు ఆభరణాలను తీసుకువచ్చి అప్పజెప్పిన మీర్పేట్ పోలీసులకు వనజ తో కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. బాధితులు, డిఐ గౌరీ నాయుడు, క్రైమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హైడ్రా ఏఈ మల్లికార్జున్‌తో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌తో కలిసి మీర్‌పేట్‌లో ఎఫ్టీఎల్ పరిశీలన



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 27):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైడ్రా ఏ ఈ మల్లికార్జున్ తో ఇన్ఫోర్స్మెంట్ టీం తోపాటు కలిసి ప్రజా ప్రతినిధులు మంగళవారం ఎఫ్ టి ఎల్ ప్రత్యక్షంగా చూసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల అనుసారంగా మీర్పేట్లోని మూడు చెరువులను ప్రభుత్వ స్థలాలను బఫర్ జోన్ లో ఉన్నటువంటి ఇండ్లను నాళాలు కబ్జాలు చేసినటువంటి వాటీని దగ్గర నుండి ప్రతి ఒక్కటి ప్రత్యక్షంగా చూస్తూ త్వరలోనే వీటి అన్నిటిపైన తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 12వ డివిజన్ ఇంద్రావత్ రవి నాయక్, 29వ డివిజన్ నీలా రవి నాయక్, 14వ డివిజన్ ముత్తంగి కరుణానిధి, ఛవ్వ శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టర్ కనెక్ట్ వర్క్‌షాప్‌ను నిర్వహించిన ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్టార్ట్–అప్ వ్యవస్థ యొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి మద్దతునిచ్చే ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌లకు నిలయంగా ఉన్న గ్లోబల్ ఇంక్యుబేషన్ సిటీ, ఇంటర్నేషనల్ స్టార్టప్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎస్ఎన్)తో కలిసి అంతర్జాతీయ స్టార్టప్ ఫెస్టివల్ (ఐఎస్ఎఫ్) 2024ను హైదరాబాద్‌లో మొదటి సారి నిర్వహించేందుకుసిద్ధమైనది. ఇది 2024 సెప్టెంబర్ 26 నుండి 28 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో నిర్వహించనున్నారు. ఐఎస్ఎఫ్ 2024 కోసం ఇన్వెస్టర్ కనెక్ట్ వర్క్‌షాప్ మరియు కర్టెన్ రైజర్ ఈరోజు టి – హబ్‌లో నిర్వహించబడింది. స్టార్టప్ వ్యవస్థాపకులు , వారి సహచరులు మరియు పెట్టుబడిదారులతో కనెక్ట్ అవ్వడానికి, వినూత్న ప్రాజెక్ట్‌లలో సహకరించడానికి మరియు వారి వెంచర్‌ల కోసం వృద్ధి మార్గాన్ని వివరించడానికి ఒక ప్రత్యేకమైన వేదికగా ఐఎస్ఎఫ్ 2024 నిలుస్తుంది. రిజిస్టర్డ్ స్టార్టప్‌ల కోసం ఇన్వెస్టర్ కనెక్ట్ వర్క్‌షాప్ నిర్వహించబడింది, ఇది నిధుల సమీకరణను వేగంగా ట్రాక్ చేయడానికి నిపుణుల నుండి తగిన పరిజ్ఞానం పొందడానికి వీలు కల్పిస్తుంది. 100కి పైగా స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించడం మరియు నిధుల సేకరణలో వారికి సహాయపడే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించబడింది.జె ఏ చౌదరి – కీ ఆర్కిటెక్ట్ – ఇండియన్ టెక్ ఇండస్ట్రీ, ఫౌండర్ ఐఎస్ఎఫ్ , శ్రీ రాజేష్ రాజు – ఎండి, కలారి క్యాపిటల్స్, శోబు యార్లగడ్డ – సీఈఓ %ఽ% కో ఫౌండర్ ఆర్కా మీడియా వర్క్స్, ప్రసాద్ వంగా – వ్యవస్థాపకుడు %ఽ% సీఈఓ, యాంట్ హిల్ వెంచర్స్,సతీష్ ఆంధ్ర – ఎండి , ఎండియా పార్ట్‌నర్స్, సంజీవ్ దేశ్‌పాండే – కంట్రీ హెడ్ – డేటా, శ్రీధర్ రాంపల్లి – మేనేజింగ్ పార్టనర్ – పేవ్ స్టోన్, విక్రాంత్ వర్షే – కో ఫౌండర్ %ఽ% మేనేజింగ్ పార్టనర్ – సక్‌సీడ్ ఇండోవేషన్ ఫండ్ మరియు శ్రీనివాస్ రావు మహంకాళి – సీఈఓ , టి – హబ్‌తో పాటుసహా 10 మందికి పైగా మెంటర్లు , పెద్ద సంఖ్యలో స్టార్టప్ వ్యవస్థాపకులు ఇన్వెస్టర్ కనెక్ట్ వర్క్‌షాప్ మరియు ఐఎస్ఎఫ్ 2024 కర్టెన్ రైజర్‌కు హాజరయ్యారు.ఐఎస్ఎఫ్ 2024 యొక్క నేపథ్యం 'ఏఐ యుగంలో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత (ఇన్నోవేషన్ %ఽ% ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ ది ఏజ్ అఫ్ ఏఐ)'. హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, అగ్రిటెక్, ఫుడ్ టెక్నాలజీ, ఫిన్‌టెక్ మరియు రూరల్ ఇన్నోవేషన్స్‌తో సహా వివిధ రంగాలలో ఆవిష్కరణలను నడపడానికి కృత్రిమ మేధస్సు పై ఆధారపడటం పై దృష్టి సారించింది. స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం మరియు స్థిరమైన వృద్ధికి అవకాశాలను సృష్టించడం ఐఎస్ఎఫ్ 2024 లక్ష్యంగా పెట్టుకుంది, ఈ ఫెస్టివల్ స్టార్టప్ ఎక్స్‌పోలో 300 కంటే ఎక్కువ మంది పాల్గొనడంతో పాటు 600 కంటే ఎక్కువ స్టార్టప్‌లను కలిగి ఉంటుంది. అదనంగా, ఇది 800 గ్లోబల్ ఏంజెల్ ఇన్వెస్టర్లు, 300 వెంచర్ క్యాపిటలిస్ట్‌లు మరియు 250 %జశూ%లను కలిగి ఉంటుంది, ఇది గ్లోబల్ ఔట్రీచ్ మరియు నెట్‌వర్క్‌కు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ఆశాజనకమైన స్టార్టప్‌లు మరియు అత్యుత్తమ ఆవిష్కర్తలను కూడా ఐఎస్ఎఫ్ 2024 గుర్తిస్తుంది.

# 17వ డివిజన్‌లో సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): 17వ డివిజన్ పాత గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణాలను కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఈ సాయిరాం, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, కొలన్ కృష్ణారెడ్డి, బాలింగని జంగయ్య, తుళ్ళ నరహరి గౌడ్, సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, సుధాకర్, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబానికి వరం లాంటిది

### ★మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబానికి వరం లాంటిదని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఒక పేద కుటుంబానికి చికిత్స అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ఒక ఆపన్న హస్తంగా మారిందని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలాంటి పేద కుటుంబాన్ని ఆదుకోవడం ఎంతో ఆనందకరమైన విషయం అని తెలిపారు. కొన్ని రోజుల క్రితం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నివాసి జిట్టి బాలరాజు అనారోగ్యంతో ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది అనంతరం స్థానిక కార్పొరేటర్ జిల్లా సౌందర్య విజయ్ నీ సంప్రదించగా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం సబితా ఇంద్రారెడ్డి చేతల మీదగా 17వేల రూపాయల చెక్కును అందజేశారు. లబ్ధిదారులు జిట్టి బాలరాజ్ ఆనందంతో నాకు ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ సబితమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ్ వి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొండల్రెడ్డి, సాజిద్ రిషి తదితరులు పాల్గొన్నారు.

## 30న విగ్రహాల ప్రతిష్టాపనకు శాసనసభ్యురాలు సబితా రెడ్డికి ఆహ్వానం

### ★న్యూ మధురాపురి కాలనీలో బంగారు మైసమ్మ నాగదేవత ప్రతిష్టాపన



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 27): ఈనెల 30వ తేదీ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మధురాపురి కాలనీలో శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవత సహిత నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి న్యూ మధురాపురి కాలనీవాసులు కాలనీ బాధ్యులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడూరి వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, అంజయ్య గౌడ్, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకటరెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.